**SCR సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు 618**

**వల్లభదాస్ మరియు ఇతరులు**

1961
జనవరి, 27

**వర్సెస్**

**మున్సిపల్ కమిటీ, అకోలా**

**(జె.ఎల్.కపూర్, ఏం.హిదయతుల్లా మరియు జె.సి.షా, న్యాయమూర్తులు)**

సరుకు రవాణా పన్ను – పన్ను విధించుటకు చట్ట బద్ధత – నిర్ధారణ పద్ధతి , దాని అర్ధము – సి.పి. మరియు బెరార్ మునిసిపల్ చట్టం, 1922 (C.P. & బేరర్ II/1922), సెక్షన్ 67(2).

సరుకు రవాణా పన్ను విధించి , వసూలు చేయుటకు , అకోలా పురపాలక సంఘము ఒక తీర్మానాన్ని ఆమోదించి దాన్ని ముసాయిదా నియమ నిబంధనలతో రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. రాష్ట్ర ప్రభుత్వము పన్ను విధించబడే వస్తువుల పేర్లు , వాటి యొక్క చెల్లించవలసిన పన్ను వివరములు ; వాని సంక్షిప్త వివరణ మరియు పన్ను విధించుటకు గల లక్ష్యాలు మరియు వివరములతో రాష్ట్ర ప్రభుత్వము తన రాజ పత్రమునందు ఒక ప్రకటనను ప్రకటించింది. పన్ను ఏ విధంగా గణించాలో అన్న విషయములో కూడా ఒక నియమ నిబంధనల ముసాయిదాను కూడా ప్రకటించారు. పైన సూచించిన ప్రతిపాదనలను పురపాలక సంఘము తన కార్యాలయ నోటీసు బోర్డు పైన అతికించి మరియు స్థానిక వార్తా పత్రికల యందు కూడా ప్రకటించింది ; కానీ "నిర్ధారణ పద్ధతుల" యొక్క ముసాయిదా నియమాలను మిగతా ప్రతిపాదనతోపాటుగా ప్రకటించలేదు. "నిర్ధారణ పద్ధతుల" యొక్క ముసాయిదాను పురపాలక సంఘము ప్రకటించకపోవడము వల్ల , అది చట్టములోని సెక్షన్ 67(2) యొక్క అవసరాలను పూర్తి స్థాయిలో అమలు పరుచుటయందు విఫలమైనదని అప్పీలుదారు ఆరోపించినారు మరియు అందువలన పన్ను విధింపు చర్య చట్ట వ్యతిరేకమైనదని కూడా ఆరోపించినాడు.

తీర్పు

"నిర్ధారణ పద్ధతి" అనే పదాలు మొత్తము పన్ను విధింపు చర్యను గురించిన అర్థాన్ని సూచించవలసిన అవసరము లేదని, అంటే పన్ను విధింపు చర్య, వాటి యొక్క వసూలు, మరియు వాటి యొక్క తిరిగి చెల్లించవలసిన చర్యలను గురించిన పూర్తి అర్థాన్ని పై పదాలు సూచించవలసిన అవసరము లేదని పేర్కొన్నది. అట్టి నోటీసు మరియు పన్ను నిర్ధారణ ప్రక్రియ , వాటి వసూలుకు సంబంధించిన ముసాయిదా నియమాలు పురపాలక సంఘ నోటీసు బోర్డు నందు కానీ , పురపాలక

సంఘము యొక్క బహిరంగ ప్రదేశములందు కానీ అంటించు నోటీసునందు కానీ చూపవలసిన అవసరము లేదు. ప్రస్తుత దావా యందు పన్ను ఏయే రేట్లతో విధించబడుతుందో తెలియచేసే నిబంధనలు ప్రకటించడము సెక్షన్ 67(2) C.P. మరియు బెరార్ మున్సిపల్ చట్టము యొక్క నియమ నిబంధనలవలన పూర్తి స్థాయిలో అమలు పరచినట్లవుతుంది.

**సివిల్ అప్పీలేట్ అధికార పరిధి:** సివిల్ అప్పీలు నెం.234/60

బొంబాయి ఉన్నత న్యాయస్థానము యొక్క నాగపూర్ న్యాయస్థాన శాఖ లోని ప్రత్యేక సివిల్ దరఖాస్తు నెం.201/1958 లో 18-11-1958 నాడు ప్రకటించిన తీర్పు నుండి ఈ అప్పీలు సమర్పించబడింది.

అప్పీలుదారు తరపున: ఎన్.సి.చటర్జీ, ఏం.ఎన్.ఫడ్కే, ఎస్.ఏ.సోన్ హి మరియు గణపత్ రాయ్

1వ ప్రతివాది తరపున: ఎ.వి.విశ్వనాథ శాస్త్రి, బి.ఆర్.మండేకర్ మరియు రత్న పర్ఖి

2వ ప్రతివాది తరపున: జి.సి.మాధుర్ మరియు ఆర్.హెచ్.ధేబర్

27-1-1961 నాడు న్యాయస్థానము యొక్క తీర్పు న్యాయమూర్తి కపూర్ చే ప్రకటించబడింది.

సి.పి. మరియు బేరర్ పురపాలక సంఘ చట్టము (ఆక్ట్ II/1922) లోని సెక్షన్ 66(1)( e) ప్రకారము, రవాణా పన్ను యొక్క విధింపును సవాలు చేస్తూ , దాని యొక్క చట్ట బద్ధతను వ్యతిరేకిస్తూ , బొంబాయి హైకోర్టు యొక్క నాగ పూర్ న్యాయస్థానము నందు రాజ్యాంగము యొక్క ఆర్టికల్ 226 & 277 ప్రకారము నివేదించబడిన దరఖాస్తును కొట్టివేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ ఈ అప్పీలు దాఖలు చేయబడింది.

పూర్వపు బొంబాయి రాష్ట్రము లోని అకోలా పట్టణము యొక్క కొంతమంది పన్ను చెల్లింపుదారులు, ఎవరయితే ఈ అప్పీలు సమర్పించినారో , వారే హైకోర్టు ముందు దరఖాస్తుదారులు మరియు అకోల పురపాలిక సంఘము , 1వ ప్రతివాది , 11-11-1957 నాడు , అకోల పురపాలక సంఘ పరిధిలోనికి రవాణా చేయబడిన పశువులు మరియు కొన్ని వస్తువులపైన రవాణా పన్ను విధించుతూ ఒక తీర్మానము చేసింది. తదుపరి ఈ తీర్మానము , పన్ను నిర్ధారణ మరియు వసూలుకు చెందిన ముసాయిదా నియమాలు అకోలా పురపాలక సంఘము చే రాష్ట్ర ప్రభుత్వమునకు ప్రచురణ నిమిత్తము పంపబడినవి. జనవరి 3 , 1958 తేదీ గల ప్రకటన బొంబాయి రాష్ట్ర రాజపత్రము నందు జనవరి 16 , 1958 నాడు ప్రకటించబడింది. ఈ రాజపత్రమునందు రవాణా పన్ను విధింపుకు

సంబంధించిన ముసాయిదా నియమాలు , ఏయే వస్తువులనుండి పన్ను వసూలు చేయవచ్చునో మరియు ఎంత పన్ను మొత్తము విధించవచ్చునో వివరాలు సూచింపబడినవి. ఇవి అన్నియు సెక్షన్ 567(2) చట్టము యొక్క నియము ప్రకారము చేయబడింది. 1వ ప్రతివాది , పురపాలక సంఘము , పన్ను విధించుటకు ప్రతిపాదింపబడిన నియమాలు , ఏవైతే స్థానిక వార్తా పత్రికలందు ప్రచురింపబడినవో, దానిని పురపాలిక సంఘము యొక్క నోటీసు బోర్డునందు అతికించింది. కానీ , పన్ను నిర్ధారణ పద్ధతి యొక్క ముసాయిదాను , వాటితోపాటుగా ప్రకటించలేదన్నది అప్పీలుదారుల అభ్యంతరము. కానీ మరాఠీ భాష యందు ముద్రించిన కరపత్రములు అకోలా పట్టణమునందు పంచుట జరిగింది మరియు అట్టి ప్రతిపాదనలన్నియు స్థానిక "జన సేవక్" పత్రిక యందు ప్రకటింపబడినవి. అకోలా పట్టణములోని కొంతమంది పన్ను చెల్లింపుదారులు దాఖలు చేసిన ఆక్షేపణలన్నింటిని, పురపాలక సంఘము పరిశీలించి మార్చి 3 , 1958న ఒక తీర్మానము ఆమోదించింది, ఆ తీర్మానమును రద్దు చేయమని కోరుతూ మరియు పురపాలక సంఘము చేత ప్రభుత్వానికి పంపబడిన ప్రతిపాదనలను మంజూరు చేయకుండా నిషేధాత్మక ఉత్తర్వులు జారీ చేయమని కోరుతూ హై కోర్టునందు ఏప్రిల్ 14 , 1958 నాడు దరఖాస్తు సమర్పించబడింది. ఏప్రిల్ , 18, 1958 నాడు హై కోర్టు ప్రతివాదులకు , ఆ ఉత్తరువును ఎందుకు వారు ప్రార్థించిన విధంగా మంజూరు చేయకూడదో, తమయొక్క సంజాయిషీని కోరుతూ నోటీసు జారీ చేసింది. ఈ నోటీసు మే 9, 1958 నాడు ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాదికి అందచేయబడింది మరియు ఆ ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది జూన్ 17, 1958 నాడు తన యొక్క హాజరు నమోదు చేసినాడు. జూన్ 23 , 1958 నాడు ఒక మధ్యంతర వ్యాజ్య కాలీన నిషేదాజ్ఞ జారీ చేయబడింది; కానీ అంతకు పూర్వమే జూన్, 19, 1958 నాడు, రవాణా పన్నును విధిస్తూ తీర్మానించిన ప్రతిపాదనలను ఆమోదిస్తూ ప్రభుత్వము ఒక ప్రకటన జారీ చేసింది. దీని ఫలితంగా , ఈ దరఖాస్తును సవరించుటకు అనుమతించబడింది ; కానీ , చివరిగా హైకోర్టు ఈ దరఖాస్తును కొట్టివేసింది మరియు హైకోర్టు జారీ చేసిన ధ్రువపత్రము ఆధారంగా ఈ అప్పీల్ దాఖలు చేయబడింది.

మా ముందు చర్చకు వచ్చిన ఏకైక ప్రశ్న ఏమంటే అది పన్ను విధించుట యొక్క చట్ట బద్ధత గురించి, చట్టము యొక్క సెక్షన్ 67(2) అవసరాలు పూర్తి సంపూర్ణ రీతిలో అనుసరించబడలేదన్న ఆధారము పైననే దీని యొక్క చట్ట భద్రతను సవాలు చేయడమైనది కాబట్టి చట్టము యొక్క దీనికి సంబంధించినంతవరకు నియమ నిబంధనలు గూర్చి వ్యవహరించాల్సిన అవసరము వుంది. పన్ను నిర్ధారణ, పన్ను విధించుట పన్నుల యొక్క వసూలు గురించి చాప్టరు – IX చెప్తుంది. సెక్షన్ 66 ఏయే

పన్నులు విధించవచ్చునో ; సెక్షన్ 67 పన్ను విధించుటకు అనుసరించవలసిన పద్ధతులను గూర్చి తెలుపుతుంది. సెక్షన్ 71 రాష్ట్ర ప్రభుత్వానికి పన్నును మదింపు చేయుటకు మరియు పన్ను ఎగవేతను నిరోధించుటకు తీసుకొనవలసిన చర్యలను చేసే అధికారాన్ని ఇస్తుంది. సెక్షన్ 76 రాష్ట్ర ప్రభుత్వము పన్నులను వసూలు చేయుట మరియు పన్ను ఎగవేతను గూర్చిన నియమాలను క్రమబద్ధీకరించే అధికారాన్ని ఇస్తుంది. సెక్షన్ 85 రాష్ట్ర ప్రభుత్వానికి పన్నులను వాపసు చేసే నియమాన్ని క్రమబద్ధీకరించే అధికారాన్ని ఇస్తుంది. కానీ , పన్ను మదింపునందు అనుసరించాల్సిన పద్ధతులని గూర్చిన సెక్షన్ 67 ప్రకారము ప్రకటించాల్సిన ఖచ్చితమైన నియమాన్ని సరియైన రీతిలో నియమాల ప్రకారము అనుసరించలేదని అందువలన , పన్ను విధించుట చట్ట వ్యతిరేకమైనదని అప్పీలుదారు తరపున వాదించబడింది. ఈ సందర్భములో కొన్ని తీర్పుల పైన ఆధారపడుటను గూర్చి ప్రస్తావించబడింది. కానీ , ఈ దావా యొక్క పరిస్థితుల దృష్ట్యా వారియొక్క అవసరము పెద్దగా లేనందువలన, వాటిని గురించి చర్చించవలసిన అవసరము లేదు. చట్ట ప్రకారము, ప్రచురించవలసిన అవసరాలన్నింటిని ప్రచురించడము జరిగిందని మరియు "పన్ను మదింపు" అన్న పదానికి అంతకన్న ఎక్కువ అర్ధము లేదని ప్రతివాదుల తరపున వాదించబడింది.

సెక్షన్ 67(2) పైన ముఖ్యంగా ఆధారపడినందున దీనిని ఉదహరించుట ముఖ్యమైనది. అది ఈ క్రింద విధంగా పొందుపరుస్తుంది.

"వ్యక్తుల యొక్క సాంఘిక అంతస్తు , స్వభావము, మరియు హోదాను గూర్చి; ఏయే ఆస్తులపైన పన్ను విధించ తలపెట్టినారో వాటి యొక్క వివరణ: మొత్తము చెల్లించవలసిన పన్ను , పన్ను విధించుటయందు అనుసరించవలసిన పద్ధతిని, అనుసరించిన విధానము గూర్చిన తీర్మానాన్ని కమిటీ ఆమోదించినపుడు, దానిని, చట్టం విధించిన నియమ నిబంధన ప్రకారము ప్రకటించాల్సి వుంది."

సెక్షన్ 67 యొక్క పథకము ఈక్రింది విధంగా సూచిస్తుంది.

పురపాలక సంఘము ఎప్పుడైతే పన్ను విధించాలని కోరుతుందో , ఒక ప్రత్యేక సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించి ; అట్టి పన్ను విధింపు చెందిన నిర్ణయాన్ని ప్రకటించాలి. అందువలన పన్ను చెల్లింపుదారులు, పన్ను విధించుటపై తమ యొక్క ఆక్షేపణలు తెలుపు అవకాశము ఉంటుంది. ఈ ప్రకటన ప్రభుత్వము యొక్క రాజ పత్రము మరియు స్థానిక వార్తా పత్రికల యందు ప్రకటించవలసిన అవసరము ఉంది. పురపాలక సంఘము, అలాంటి ఆక్షేపణలు ఏమైనా ఉన్నట్లయితే వాటిని పరిశీలించి ; పన్ను చెల్లింపుదారుల ఆక్షేపణలు , కమిటీ పరిశీలించాల్సిన అవసరము లేదని

కానీ, దీని యొక్క మొదటి ప్రతిపాదనలు మార్పు చేయవలసిన అవసరము లేదని తలచినప్పుడు ; దాని యొక్క ప్రతిపాదనలు ; మరియు దానికి అందిన ఆక్షేపణలు ; వానిపైన దాని యొక్క నిర్ణయాలు ; మొదటి ప్రతిపాదనలు గూర్చిన మార్పులు/చేర్పులు ఏమైనా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలి ; పై విషయాలన్నిటిని పరిశీలించిన అనంతరము , ప్రభుత్వము ప్రతిపాదనలను ఆమోదించవచ్చు ; మంజూరీని తిరస్కరించు లేదా కొన్ని మార్పులు చేర్పులతో మంజూరు చేయవచ్చు.

పన్ను విధింపునకు అనుసరించిన విధానాన్ని సరైన రీతిలో ప్రకటించలేదన్నది అప్పీలుదారుల ముఖ్యమైన ఆక్షేపణ.

సెక్షన్ 67 లోని ప్రకటనలకు సంబంధించిన నియమము ఈక్రింది విధంగా ఉంది:

"పురపాలిక సంఘం యొక్క పన్ను విధించాలన్న ఉద్దేశ్యము , సెక్షన్ 67 ప్రకారము ; లేదా సెక్షన్ 68(3) ప్రకారము పన్ను యొక్క మొత్తాన్ని పెంచాలన్న కమిటీ ప్రతిపాదన ఏదైనా ఉప కమీషనరు ద్వారా "మద్య ప్రదేశ్ రాజపత్రము" నందు ప్రకటించుటకు రాష్ట్ర ప్రభుత్వానికి పంపవలసి ఉంటుంది. పన్ను మదింపు మరియు పన్ను వసూలుకు సంబంధించిన ముసాయిదా నియమాలు సెక్షన్ 67(2) ప్రకారము జారీ చేసే నోటీసుకు జత చేయాలి. అట్టి నోటీసు రాజ పత్రములో ప్రకటించిన అనంతరము , వాటి యొక్క ప్రతులు పురపాలక సంఘము యొక్క నోటీసు బోర్డునందు అతికించుట ద్వారా మరియు పట్టణము నందలి బహిరంగ ప్రదేశములందు మరియు ఏవైనా స్థానిక వార్తాపత్రికలయందు ముద్రించుట ద్వారా ప్రకటించబడాలి. స్థానిక వార్తా పత్రికలయందు ప్రకటించుటకు ప్రత్యామ్నాయంగా ; కమిటీ ఇట్టి నోటీసును స్థానిక దేశీయ (రాష్ట్ర) భాష యందు ముద్రించి పురపాలక సంఘ పరిధిలో పంచవచ్చు. పురపాలక సంఘ పరిధిలో ప్రస్తుత నోటీసులోగల పురపాలక సంఘ ఉద్దేశ్యాన్ని తెలియపరుస్తూ ; ప్రజల యొక్క దృష్టికి ఈ విషయాన్ని తమ పట్టణమునందు "దండోరా" ద్వారా తెలియచేస్తూ , ప్రజల యొక్క అభ్యంతరాలు ఏమైనా వుందా , ప్రతిపాదిత పన్ను యొక్క పెంపునందు అభ్యంతరాలను ముప్పై దినములలో, చట్ట ప్రకారము, కమిటీకి తెలియజేయవలసినదిగా కోరవచ్చు.

సెక్షన్ 67(2) నియమం ప్రకారము , ఈ విధంగా జారీ చేయబడిన నోటీసుకు పన్ను యొక్క మదింపు, పన్ను వసూలుకు చెందిన ముసాయిదా నియమాలు , జత చేయబడాలి ; అది రాజ పత్రమునందు ప్రకటించబడిన అనంతరము ; అట్టి నోటీసును పురపాలక సంఘము నోటీసు బోర్డునందు అంటించుట ద్వారా; పట్టణము నందలి బహిరంగ ప్రదేశములందు అంటించుట ద్వారా;

స్థానిక వార్తా పత్రికలయందు ప్రకటించుట ద్వారా , మరియు ముద్రించిన కరపత్రములను పురపాలక సంఘ పరిధిలో పంచుట ద్వారా ప్రకటించబడాలి. ఏయే వస్తువులపై పన్ను విధించబడుతుందో , అట్టి వస్తువులపై ఎంతెంత రేటులో పన్ను విధించబడుతుందో , ఏయే వస్తువులపై పన్ను విధించబడదో , ఈ విషయాలన్నీ ముసాయిదా నియమాలలో తెలుపుతూ , జనవరి 16 , 1958 నాటి రాజపత్రములో ప్రకటించినట్లుగా అంగీకరించబడింది. ఇందు పన్ను విధించుటకు గల లక్ష్యాలు , ఉద్దేశ్యాలు , కారణాలతో కూడి సంక్షిప్తమైన వివరణ కూడా ఉంది. ఈ ముసాయిదా నియమాల యందు పన్ను ఏ విధంగా మదింపు లేదా పన్ను ఏ విధంగా నిర్ధారించాలో కూడా తెలియచేయబడింది. సంక్షిప్తంగా ఇట్టి నోటీసు సెక్షన్ 67(2) నందు సూచించబడిన అవసరాలకు అనుగుణంగా రాజపత్రమునందు ప్రకటింపబడినట్లుగా ఆమోదింపబడింది. కానీ "జన సేవక్" అను స్థానిక మరాఠీ వార్త పత్రికయందు పన్ను విధించబడే వస్తువుల పేర్లు: అట్టి వస్తువులపై ఎంత రేటులో పన్ను విధించబడుతుందో అన్న విషయాలను ముసాయిదా నియమాలు ప్రకటించిన వానియందు వున్నాయని , కానీ ఆ ముసాయిదానందు పన్ను మదింపు లేదా పన్ను నిర్ధారణలో అనుసరించిన విధానాలను గూర్చిన ప్రకటనను ప్రకటించలేదన్న వాదనను లేవనెత్తినారు.

ఇంతవరకు జరిపిన చర్యలన్నియు సెక్షన్ 67(2) లో చూపబడిన నియమాలను సంతృప్తికరంగా అనుసరించినారని మరియు "పన్ను నిర్ధారణ పద్ధతి" అన్న పదాలు పన్ను విధించు ప్రక్రియ యొక్క స్థితిని మాత్రమే తెలుపుతాయని , కానీ దాని యొక్క ఇతర దశలు మాత్రము కాదని స్పష్టీకరించింది. సెక్షన్స్ 71, 76 మరియు 85 పన చెప్పిన విధంగా పన్ను నిర్ధారణ ; పన్ను ఎగవేతను నివారించుటకు; పన్ను వసూలు మరియు పన్ను వాపసు గురించిన నియమాలను గురించి వ్యవహరిస్తాయి. చట్టము యొక్క ఈ మొత్తము నియమాలను కలిపి చదివినట్లయితే , అవి "పన్ను మదింపు పద్ధతి యొక్క విధానాన్ని" గురించిన పూర్తి అర్థాన్ని తప్పనిసరిగా అంటే పన్ను విధింపు ; పన్ను వసూలు మరియు వాపసు చేయుటకు సంబంధించిన అర్థాన్ని ఇవ్వజాలవు మరియు ఈ మొత్తము నియమాలు హైకోర్టు ఉత్తరువులను సమర్థిస్తాయి. ఈ నియమము నోటీసు బోర్డు పై ఏది అంటించాలి మరియు పట్టణ బహిరంగ స్థలములందు అంటించాల్సింది. నోటీసు కాని పన్ను మదింపు మరియు పన్ను వసూలుకు సంబంధించిన ముసాయిదా నియమాలు కాదని చెప్తుతుంది. మా యొక్క అభిప్రాయమునందు సెక్షన్ 67(2) యొక్క నియమాలను పాటించడము జరిగింది , మరియు ఏ మొత్తములో పన్ను విధించడము జరిగిందో తెలియచేసి నియమాలను ప్రకటించుట వలన

చట్టము యొక్క నియమాలను పూర్తిగా పాటించుట జరిగింది. ఇచ్చట సెక్షన్ 67(7) మరియు (8) యొక్క సార్ధకతను గూర్చి వ్యవహరించవలసిన అవసరము లేదు.

మా అభిప్రాయమునందు హైకోర్టు యొక్క తీర్పు సరియైనది. అందువలన ఈ అప్పీలును ఖర్చులతో కొట్టివేయడమైనది.

అప్పీలు కొట్టివేయడమైనది.

---